
సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద అనిల్

దళితులపై వివక్ష చూపుతున్న ఎమ్మెల్యే రేవూరి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద అనిల్

గీసుగొండ, ఫిబ్రవరి 21: దళిత నాయకులపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వివక్ష చూపుతున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద అనిల్ ఆరోపించారు. మండలంలోని ఊకల్ క్రాస్‌రోడ్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఉన్న తనను ఎమ్మెల్యే రేవూరి మాత్రం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలకు కనీసం సమాచారం ఇవ్వకుండా తనను అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. తాను దళితుడిని కాబట్టే పిలవడం లేదని, తాము కూడా ఓట్లు వేసి గెలిపించిన విషయాన్ని ఎమ్మెల్యే మర్చిపోవద్దన్నారు. స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్న కొంతమంది మాటలను ప్రకాశ్‌రెడ్డి విని రాజకీయ పబ్బం గడుపుతూ గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ అనుచరులుగా తాము మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తామని, ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు గాజర్ల గోపి, బోనాల అశోక్, మాజీ ఎంపీటీసీ బేతినేని వీరారావు, నాయకులు గజ్జి రవి, బొందాలు, రాజు, శ్రవణ్, భగవత్, యువరాజ్, కార్తీక్, రణధీర్, కల్యాణ్, కార్తీక్ పాల్గొన్నారు.

మోడల్ బస్టాండ్ నిర్మాణ పనుల పరిశీలన

సూచనలు చేస్తున్న పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 21: వరంగల్ మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులను కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ ఆశ్వినీ తానాజీ వాకడే శుక్రవారం రాత్రి పరిశీలించారు. కుడా, ఆర్టీసీ సంయుక్తంగా చేపట్టిన మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ ఇంజినీరింగ్, కుడా అధికారులకు సూచనలు చేశారు. గడువులోగా నిబంధనల మేరకు పూర్తి చేయాలన్నారు. ఆమె వెంట కుడా సీపీవో అజిత్‌రెడ్డి, మున్సిపల్, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

దరఖాస్తులను వేగంగా పరిశీలించాలి

వరంగల్: గ్రేటర్ వరంగల్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో వేగం పెంచాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై ఆమె సమీక్షించారు. కొత్తగా వచ్చిన 30 మంది జూనియర్ అసిస్టెంట్లను ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రోజు టీపీఎస్‌లు క్షేత్రస్థాయిలో 20 దరఖాస్తులను పరిశీలించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, రజిత పాల్గొన్నారు.

భద్రకాళీ చెరువు మట్టిని వినియోగించుకోవాలి

హనుమకొండ, ఫిబ్రవరి 21: భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని పొలాలు, ఇటుకల తయారీకి వినియోగించుకోవాలని హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. హనుమకొండ కలెక్టరేట్‌లో భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు తదితర అంశాలపై బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఎ.వెంకట్‌రెడ్డి, సంధ్యారాణితో కలిసి శుక్రవారం ఆమె సమీక్షించారు. సాగునీటిపారుదల శాఖ ఈఈ శంకర్ మాట్లాడుతూ భద్రకాళీ చెరువు పూడికతీత మట్టిలో ఇప్పటివరకు నాలుగు 4.60 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తీసుకెళ్లేందుకు దరఖాస్తు చేశారని, మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నాయన్నారు. మట్టి తరలింపు సందర్భంగా చెక్ పోస్టు ఏర్పాటు చేయాలన్నారు.

అర్ధరాత్రి పోలీసుల హద్దుల పంచాయితీ

కరీమాబాద్, ఫిబ్రవరి 21: అర్ధరాత్రి వేళ పోలీసుల మధ్య హద్దుల పంచాయతీ నెలకొంది. రెండు రోజుల క్రితం కాజీపేట నుంచి వరంగల్ వైపు వస్తున్న ఓ డాక్టర్‌పై భట్టుపల్లి ప్రాంతంలో దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ సమయంలో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. సీఐలు ఘటనా స్థలాన్ని చూసినా హద్దులు తేలకపోవడంతో ఏసీపీలు సైతం రావడం కొసమెరుపు. అయినా క్లారిటీ రాకపోవడంతో పోలీస్‌స్టేషన్ పరిధి మ్యాప్‌లను పరిశీలించిన తర్వాత నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. దీంతో పోలీసుల తీరుపై ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. హద్దులు తెలియకుండానే విధులు నిర్వర్తిస్తున్నారా అంటూ ఆశ్చర్యపోతున్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I OOKANTI SAMBA REDDY (New Name) H.No. 1-120, Tirumalagiri (V), Regonda (M), Jayashankar Bhupalpally Dist. T.G., Have changed my name from OOKANTI SAMBAIAH to OOKANTI SAMBA REDDY S/o OOKANTI MUKUNDA REDDY.
NTW-000

CHANGE OF NAME

I, SAMPATH KUMAR (Old Name) H.NO.5-9-88 to 91, Lahari Legend Apartment, Kishanpura, Hanumakonda-Dist-500001, T.S. have changed my name from SAMPATH KUMAR to THALLA SAMPATH KUMAR(New Name) S/o. TALLA VARDARAJULU for all purposes.
NTW-5528

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, VARSHINI (Old Name) H.NO.5-9-88 to 91, Lahari Legend Apartment, Kishanpura, Hanumakonda Dist-506001, T.S have Changed my name from VARSHINI to THALLA VARSHINI DHANALAXMI (New Name) W/o. THALLA SAMPATH KUMAR for all purposes.
NTW-5528

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సాగునీటికి ఇబ్బందులు రావొద్దు

- ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- నీటి వృథాను అరికట్టాలి
- వరంగల్ కలెక్టర్ సత్యశారద

వర్ధన్నపేట: ఇల్లంద శివారులో ఎస్సారెస్పీ ప్రధాన కాల్వను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

వర్ధన్నపేట, ఫిబ్రవరి 21: యాసంగిలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా నిరంతరం సాగునీరు అందేలా ఎస్సారెస్పీ జలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. మండలంలోని ఇల్లంద శివారు ఎస్సారెస్పీ ప్రధాన కాల్వను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం ఆమె పరిశీలించారు. యాసంగిలో పంటలు ఎండిపోకుండా నిత్యం ప్రధాన, ఉపకాల్వల ద్వారా నీరు ప్రవహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి వృథాను అరికట్టాలన్నారు. అనంతరం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఉన్న సొసైటీ ఎరువుల విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. సకాలంలో ఎరువులు అందుతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని తరలిస్తున్నట్లు తమకు తెలిసిందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, అలాంటిదేమీ లేదన్నారు. అలాగే, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. టెన్త్‌లో వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఏవో అనురాధ, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గుంటూరుపల్లిలో ఆకస్మిక తనిఖీలు

సంగెం: మండలంలోని గుంటూరుపల్లిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువైద్యశాలలో పిల్లలు ఉండడాన్ని గమనించిన కలెక్టర్ కారు ఆపి అక్కడకు వెళ్లారు. అంగన్‌వాడీ కేంద్రం భవన పైకప్పు నుంచి పెచ్చులూడి కింద పడుతుండడంతో ఖాళీగా ఉన్న పశువైద్యశాల భవనంలోకి కార్యదర్శి మార్చారు. విషయం తెలుసుకున్న సత్యశారద సూచనలు చేశారు. అనంతరం పక్కనే ఉన్న నర్సరీ, పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించారు.

పంటల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

పర్వతగిరి: కొంకపాకలో పంటలను ఆన్‌లైన్ చేస్తుండగా ఏడీఏ అనురాధతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. పంట చేన్లను సందర్శించారు. అనంతరం చౌటపల్లిలో పీఏసీఎస్ సొసైటీని తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎరువుల సరఫరాలో సమయం వృథా కాకుండా కౌంటర్ వద్ద అందుబాటులో ఈ-పాస్ మిషన్లు ఉంచాలని ఏడీఏను ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో టీవీఆర్ఆర్ ప్రశాంత్‌కుమార్ ఉన్నారు.

పంట రుణాలు పెండింగ్ లేకుండా చూడాలి

ఖిలావరంగల్: అటవీ హక్కుల చట్టం (ఆర్‌వోఎఫ్ఆర్) పంట రుణాలు పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూముల రుణాలపై బ్యాంక్ అధికారులతో సమీక్షించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు కలిగిన రైతుల ఇబ్బందులను గమనించి నిబంధనలు అనుసరించి నివేదికలు ఇవ్వాలని డీటీడీడబ్ల్యూవో సౌజన్యను ఆదేశించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు పాల్గొన్నారు. అనంతరం ఈ నెల 27న నిర్వహించనున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సీపీలతో రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, ఎన్నికల డీటీ రంజిత్ పాల్గొన్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలి

రంజాన్ పర్వదినం సందర్భంగా ఖిలావరంగల్ ఈద్గాలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌కు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎంఏ జబ్బార్, ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్‌పాషా, కబ్రస్తాన్ అధ్యక్షుడు హసన్ అలీ బేగ్, ఉపాధ్యక్షుడు మగ్దూం, అర్షత్, సాదిక్ పాల్గొన్నారు.

ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలి

ప్రయాణికులకు గులాబీ పూలు అందజేస్తున్న డీఎం ప్రసూనలక్ష్మి

నర్సంపేట, ఫిబ్రవరి 21: ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగులు ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి సూచించారు. శుక్రవారం ఆమె నర్సంపేట బస్టాండ్ ఆవరణలో కర్టసీ డే (మర్యాద పూర్వకమైన) సందర్భంగా ప్రయాణికులకు ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి గులాబీ పూలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కండక్టర్లు, డ్రైవర్లు ప్రయాణికులను చిరునవ్వుతో పలకరించాలని సూచించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై గోవర్ధన్

బజ్జుతండాలో లారీల అడ్డగింత

నల్లబెల్లి, ఫిబ్రవరి 21: ఎఫ్‌సీఐ లారీలను బజ్జుతండాలో శుక్రవారం స్థానికులు అడ్డుకున్నారు. నిత్యం గోదాముకు లారీలు వస్తుండడం వల్ల రోడ్డు దెబ్బతింటున్నదని, దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపారు. అలాగే, ఎఫ్‌సీఐ గోదాం నుంచి వచ్చే రూ. 1.10 లక్షల పన్నులో తమ పంచాయతీకి వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సై గోవర్ధన్ ఘటనా స్థలానికి చేరుకుని తండావాసులతో చర్చించి లారీలను పంపించారు.

నేటి నుంచి నాటికల పోటీలు

వర్ధన్నపేట, ఫిబ్రవరి 21: పట్టణంలోని భారతీయ నాటక కళాసమితిలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో 51వ ఆహ్వాన నాటికల పోటీలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నాటక కళాసమితిల కళాకారులు హాజరై నాటికలను ప్రదర్శించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం సమితి అధ్యక్షుడు ఎండీ.అస్సర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు ఈగ సాంబయ్య, సిలువేరు కుమారస్వామి, సమ్మెట సుధీర్, తుమ్మల యాకయ్య, వీకే.రాజు పాల్గొన్నారు.

ఒకరికి 3 రోజుల జైలుశిక్ష

నర్సంపేట, ఫిబ్రవరి 21: మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి నర్సంపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ 3 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ నెల 19న పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన గొట్టె వెంకన్న మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడిని నర్సంపేట కోర్టులో జడ్జి ఎదుట శుక్రవారం హాజరుపర్చారు. మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ అతడికి 3 రోజుల జైలుశిక్ష విధించారు.

క్యాబ్ సబ్సిడీని కొనసాగించాలి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 21: టాక్స్, మోటర్ క్యాబ్ సబ్సిడీని ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలని ప్రజాసంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గబ్బట బాబురావు కోరారు. క్యాబ్ సబ్సిడీ రద్దు జీవోను ఉపసంహరించాలని కోరుతూ అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు స్పందించి జీవోను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర కార్యదర్శి ఎం అంజయ్య, అడ్డూరి శ్రీనివాస్ ఉన్నారు.

20 లీటర్ల సారా, బైక్ స్వాధీనం

నర్సంపేట, ఫిబ్రవరి 21: అక్రమంగా తరలిస్తున్న 20 లీటర్ల సారా, ద్విచక్ర వాహనాన్ని నర్సంపేట ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం మాదన్నపేట శివారులో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి, ఎస్సై శార్వాణి ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. పర్శనాయక్‌తండాకు చెందిన సామ్రాట్ బైక్‌పై సారా తరలిస్తుండగా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. 20 లీటర్ల గుడుంబా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. తనిఖీల్లో ఎక్సైజ్ పోలీసులు సురేందర్, నాగరాజు, హైమద్, రంజిత్ పాల్గొన్నారు.

'సొంత భవనాలు ఏర్పాటు చేయాలి'

గిర్మాజీపేట, ఫిబ్రవరి 21: జిల్లాలోని సాంఘిక, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిబా పూలే, మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలకు స్థలాలు కేటాయించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి సొంత భవనాలు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ట్విట్టర్(ఎక్స్) వేదికగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కళాశాలలు, హాస్టళ్లకు సొంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన వెంట ఏబీఎస్ఎఫ్ నాయకులు వినయ్, కార్తీక్, రజినీకాంత్, వినోద్‌కుమార్ ఉన్నారు.

పోచమ్మమైదాన్: ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో కాకతీయుల వంశీయులైన కమల్‌చంద్ర భరజ్‌దేవ్ వివాహ మహోత్సవం సందర్భంగా పేరిణి నృత్యం చేస్తున్న వరంగల్ కళాకారులు

26న ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి తదితరులు

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 21: ఓరుగల్లు ఖ్యాతిని దేశ నలుమూలలకు విస్తరించేలా ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్‌రెడ్డి అన్నారు. ఈ నెల 26న ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్‌లో నిర్వహించతలపెట్టిన మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం వాల్ పోస్టర్లను వరంగల్ స్టేషన్‌రోడ్డులో నిట్ ప్రొఫెసర్ పాండురంగారావు, ప్రముఖ జర్నలిస్ట్ పల్లె రాములుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. శివతత్వాన్ని బోధించేందుకు చిలుకూరు దేవస్థానం ప్రధానార్చకులు శ్రీరంగరాజన్, ఇస్కాన్ ప్రచార కర్త స్వామి ప్రనవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు వస్తున్నట్లు తెలిపారు. చిందు యక్షగాన కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, ప్రముఖ గేయ రచయిత, కవి దేశపతి శ్రీనివాస్, పాటల రచయిత అనంత శ్రీరామ్‌తో సాంస్కృతిక కళావైభవంపై సందేశాలు ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రవినాయక్, కో ఆర్డినేటర్లు అభిషేక్, దీపక్, వద్దిరాజు విక్రమ్, పుష్పతలయ, డాక్టర్ కొమురన్న, బోడ విజయ్, శానబోయిన రాజ్‌కుమార్, నరేశ్, కృష్ణమూర్తి, కొడారి రవి, కంది యాదగిరి, రాజు, పోశాలు, యశ్వంత్, శివ, రోహిత్, సుమన్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

రాయపర్తిలో ఉత్తరాలు పోస్టు చేస్తున్న ఉద్యమకారులు

రాయపర్తి/చెన్నారావుపేట, ఫిబ్రవరి 21: గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాయపర్తి మండలాధ్యక్షుడు ఎనగందుల శ్యామ్‌సుందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉద్యమకారులు శుక్రవారం రాయపర్తిలో వివిధ డిమాండ్లను కార్డులపై రాసి ముఖ్యమంత్రికి పోస్టు చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మందాడి సుదర్శన్‌రెడ్డి, మహ్మద్ నయీం, సుదగాని వెంకటేశ్వర్లు, నాగండ్ల భాస్కర్‌యాదవ్, ఊడుగుల వెంకన్న, మంద యాకూబ్‌రెడ్డి, మునావత్ సేవీలాల్, లక్ష్మణ్‌నాయక్, సంతోష్‌నాయక్, రావు రాజిరెడ్డి, చిలుముల యాకయ్య, మాలోత్ దేవేందర్, ముత్యం రవి పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేటలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీరు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కార్డులను పోస్టు చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మల్లాడి వీరారెడ్డి, సింగారపు సునీల్, లింగమూర్తి, సాంబయ్య, లక్ష్మణ్, శీలం రాజు, ముత్తయ్య, కొమురయ్య, సూరయ్య, రాంబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ

శశిరేఖకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుగొండ/సంగెం, ఫిబ్రవరి 21: బీఆర్ఎస్ గీసుగొండ గ్రామ అధ్యక్షుడు పసుల రాజేందర్ తల్లి శశిరేఖ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామానికి చేరుకొని శశిరేఖ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శిరిశె శ్రీకాంత్, మాజీ సర్పంచ్‌లు పూండ్రు జైపాల్‌రెడ్డి, బోడకుంట్ల ప్రకాశ్, అంకతీ నాగేశ్వర్‌రావు, నాయకులు ప్రమోద్, అజార్, సంతోష్ ఉన్నారు. అలాగే, సంగెం మండలంలోని కాట్రపల్లి మాజీ ఎంపీటీసీ సౌరం సంపత్ తల్లి యాకమ్మ, అదే గ్రామానికి చెందిన విద్యార్థిని స్పందన అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను చల్లా పరామర్శించారు. ధర్మారెడ్డి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి ఉన్నారు.

లిఫ్ట్‌లో ఇరుక్కుపోయి మెకానిక్‌కు గాయాలు

క్షతగాత్రుడిని బయటకు తీసిన సిబ్బంది

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 21: లిఫ్ట్‌లో ఇరుక్కుపోయి ఒకరు గాయపడ్డారు. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో లిఫ్ట్‌కు శుక్రవారం మెకానిక్ అంజి మరమ్మతులు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా లిఫ్ట్ కిందకు రావడంతో గ్రౌండ్ చాంబర్‌లో ఇరుక్కుపోయాడు. ఆందోళనకు గురైన హోటల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంతేజార్‌గంజ్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. లిఫ్ట్ ఎంతకీ తేరుచుకోకపోవడంతో సెల్లార్‌లోని గ్రౌండ్ చాంబర్ గోడ భాగాన్ని తొలగించి క్షతగాత్రుడిని బయటకు తీశారు. అనంతరం 108 వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలించారు. అంజి కాలు విరిగినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిట్లు పోలీసులు తెలిపారు.

సాగునీటి కటకట

ఎండిపోతున్న వరి పొలాలు


సాగునీరు అందక కొత్తూరు శివారులో ఎండిపోతున్న వరి పొలం

ఖానాపురం, ఫిబ్రవరి 21: పాకాల ఆయకట్టు పరిధి కొత్తూరు శివారు తుంగబంధం కాల్వ పారకం దుంపిల్లపాయ ప్రాంతంలో కొద్ది రోజులుగా సాగునీళ్లందక వరి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులుగా నీరందడం లేదని, దీంతో బీటలు వారుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి సాగు చేశామని, ఆరంభంలోనే పంటలకు సక్రమంగా నీరందకపోతే ముమ్ముందు తమ పంటల పరిస్థితి ఏంటని వారు ఆందోళన చెందుతున్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి చివరి ఆయకట్టు వరకు నీరందించాలని కోరుతున్నారు.

పాఠశాలను పరిశీలిస్తున్న డీసీపీ రవీందర్

పోలింగ్ కేంద్రం పరిశీలన

గీసుగొండ, ఫిబ్రవరి 21: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని డీసీపీ రవీందర్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలను సీఐ మహేందర్‌కు వివరించారు. కార్యక్రమంలో ఎస్సైలు కుమార్, ప్రశాంత్‌బాబు పాల్గొన్నారు.

వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 21: వ్యాపారులు విధిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.నాగరాజు సూచించారు. పట్టణంలోని వివిధ వర్తక, వాణిజ్య, వ్యాపార సంస్థలను శుక్రవారం ఆయన అధికారులు, సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్‌లు తీసుకోని షాపులను గుర్తించారు. పాకాలరోడ్డులోని హనుమాన్ ఎలక్ట్రానిక్స్, శానిటరీ షాపును సీజ్ చేశారు. ఇప్పటికే లైసెన్స్ కలిగిన వారు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐ సాయిరమణ

గ్రామ పోల